


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 22.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 +4+16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 167 ‖ వెల (Price) రూ.6.50

నవమి

బుధవారం, సూర్యోదయం: 6:27, సూర్యాస్తమయం: 5:37. స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరత్ రుతువు, కార్తిక మాసం, శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 11:05 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర సాయంత్రం 6:38 వరకు. వర్జ్యం: రాత్రి 3.41 నుంచి తెల్లవారుజామున 5.12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11:39 నుంచి పగలు 12:24 వరకు. రాహుకాలం పగలు 12:02 నుంచి పగలు 1:25 వరకు. అమృత కాలం: ఉదయం 11.06 నుంచి ఉదయం 12.36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఉద్యోగ కల్పన ఢమాల్!



ఆరు నెలల కనిష్ఠానికి సంఘటిత ఉద్యోగాల సృష్టి

పడిపోయిన ఈపీఎఫ్ కొత్త సబ్‌స్క్రైబర్లు

సెప్టెంబర్ నెలలో 6.45% తగ్గుదల

› 7



ఇది పీసీసీ చీఫ్ మాట

### 3 గంటలు..10 హెచ్‌పీ మోటర్లు

తెలంగాణలో ఎక్కువగా ఉన్నవి చిన్న కమతాలే. వ్యవసాయానికి ఒక గంటసేపు కరెంటు ఇస్తే ఒక ఎకరం పొలం తడుస్తది. కాబట్టి రాష్ట్రంలోని రైతులకు మూడునాలుగు గంటల కరెంటు సరిపోతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్నట్టు 24 గంటల కరెంటు రైతులకు అవసరం లేదు. 3 గంటలు చాలు. పొలం పారేందుకు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలి. - రేవంత్

ఇది కాంగ్రెస్ మాట



ఇది పీసీసీ మాజీ చీఫ్ మాట



ఇది సీఎల్పీ లీడర్ మాట

### రైతుబంధు దుబారా

తెలంగాణ ప్రజలు పన్నుల ద్వారా కట్టిన అమూల్యమైన సొమ్మును కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పేరిట దుబారా చేస్తున్నది. ఈ నగదు సాయం రైతులకు అనవసరం.

- పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్

### రెవెన్యూను రివర్స్ చేస్తాం

ధరణిపై ఫిర్యాదులు వస్తున్నాయి. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తాం. బంగాళాఖాతంలో వేస్తాం. కౌలుదారు చట్టం తెస్తాం.. అన్ని కాలమ్స్‌తో కూడిన పాత పద్ధతిని ప్రవేశపెడతాం.

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

# కేసీఆర్ మీటర్లు పెట్టలె.. మేం నిధులివ్వలె!

ఇది బీజేపీ మాట



రాష్ట్రాలకు నిధులు కావాలంటే వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని చెప్పినం. తెలంగాణ మీటర్లు పెట్టలేదు. కానీ ఆ పాయింట్ ఆఫ్ బారోయింగ్స్ కూడా నాకు ఇచ్చేసెయ్ అంటే ఎలా? మీరు మీటర్లే ఫిక్స్ చేయనప్పుడు మీకెలా ఇస్తాం? మిగిలిన రాష్ట్రాలన్నీ వెంటనే మోటర్లకు మీటర్లు ఫిక్స్ చేసినయ్. ఆ రాష్ట్రాలకు అనుమతులు కూడా వెంటనే ఇచ్చేసినం. ”

**కేంద్రమంత్రి నిర్మల ఒప్పుకోలు**



సూర్యాపేట.. గులాబీ తోట

ఒకరు మోటర్లకు మీటర్లు పెట్టాలంటరు..
మరొకరు ఉన్న మోటర్లనే మార్చాలంటరు..
రైతుబంధు దండగ అంటారొకరు..
రైతుకు ధరణి ఎందుకంటారు ఇంకొకరు..
ఇవీ ఢిల్లీ పార్టీల మాటలు!
తెలంగాణ సోయి లేని నేతల మాటలు!

అధికారమే పరమావధిగా చూసే పార్టీలకు ప్రజలు ఓట్లలా కనబడతారు. కత్తీ, నెత్తీ మనదికాదన్న ధైర్యంతో ఏమైనా మాట్లా డొచ్చు. ఉన్నవీ లేనివీ డబ్బా కొట్టొచ్చు. ఓట్లు డబ్బాలో పడ్డాక.. అన్నీ ఓటిమాటలే!

‘బాయికాడ మీటర్లు పెట్టాలని మోదీ ప్రభుత్వం ఒత్తిడి చేసింది. తెలంగాణ ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నది. నేను సచ్చినా సరే మోటర్లకు మీటర్లు పెట్టనని తెగేసి చెప్పిన. కేంద్రం దుర్మార్గం వల్ల ఐదేండ్లలో తెలంగాణ రూ.25వేల కోట్లు నష్టపోయింది’ అని సీఎం కేసీఆర్ చెప్తూవచ్చిన మాట అక్షరాల నిజమని తేటతెల్లమైంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా.. మోటర్లకు మీటర్లు పెట్టనందున నిధులివ్వని మాట నిజమేనని ఒప్పుకున్నారు.

బీజేపీ అయినా, కాంగ్రెస్ అయినా ఒక్కటే!
రెండు ఢిల్లీ పార్టీల ఆలోచన ఒక్కటే!
వాటికి తెలంగాణ అంటే కేవలం అధికారం!
ఇంటిపార్టీకి మాత్రమే ప్రజలపై మమకారం!
ఆత్మగౌరవ తెలంగాణమా తేల్చుకో..
ఢిల్లీ గులాములుగా ఉందామా?
మనమే నవాబులుగా ఉందామా?

# రైతుకు కవచం కేసీఆర్

- దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో మోటర్లకు మీటర్లు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ మీటర్లు బిగింపు
- రేపు ఓటేస్తే తెలంగాణలోనూ మీటర్లు ఖాయం
- ఇప్పటికే 3 గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్
- మోటర్లకు మీటర్లు పెడితేనే నిధులన్న బీజేపీ
- తల తెగినా మీటర్లు పెట్టనని కేసీఆర్ స్పష్టీకరణ
- సాగుకు 24 గంటల కరెంటు ఆగదని భరోసా
- దేశంలో మోటర్లకు మీటర్లు పెట్టని నేత కేసీఆర్

‘పండేటోనికి ఎరుక గూనివాటం’ అన్నట్టు మన తెలంగాణ యవ్వారం ఏంటో మనకు తెలుస్తది. మనం రైతాంగానికి ఉచిత కరెంటు ఇస్తున్నం. ‘నువ్ కచ్చితంగా ప్రతి బావికి, ప్రతి మోటర్‌కు మీటర్లు పెట్టాలె’ అని మోదీ అంటడు. ‘నా ప్రాణం పోయినా నేను పెట్టను’ అని చెప్పిన. అందుకు వాళ్లు ఒకటికాదు.. రెండు కాదు.. 25 వేల కోట్ల రూపాయలు మనకు రాకుండా ఆపిండ్రు. వచ్చే బడ్జెట్‌ను కట్ చేసిన్రు. ఇదే విషయాన్ని హైదరాబాద్‌లో నిర్మలాసీతారామన్ ఒప్పుకున్నది. -సీఎం కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన, చేస్తున్న ద్రోహంపై సీఎం కేసీఆర్ చెప్తున్నదే నిజమని తేలింది. రైతులకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బద్ధ శత్రువులని, వ్యవసాయానికి ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటును ఆగం పట్టిస్తరని ఆయన చేస్తున్న హెచ్చరికలు అక్షర సత్యాలని తేలిపోయింది. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 3 గంటల కరెంటు మాత్రమే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బాజాప్తా ప్రకటిస్తే.. మోటర్లకు మీటర్లు › 2వ పేజీలో



సూర్యాపేటలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేషజనవాహినికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి.

## కాంగ్రెస్‌కు 20 సీట్లు దాటవ్.. విజయం బీఆర్ఎస్‌దే

- ఆ పార్టీలో డజన్ మందిదాకా సీఎం అభ్యర్థులే
- కాంగ్రెస్ వచ్చేది లేదు.. సీఎం అయ్యేది లేదు
- అమ్మ.. బొమ్మ అని 50 ఏండ్లు ఓట్లేయించుకున్నరు
- మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం బెదిరించింది
- నా కంఠంలో ప్రాణముండగా పెట్టనని చెప్పిన
- 25 వేల కోట్లు మనకు రాకుండా ఆపిండ్రు
- ఇదే విషయాన్ని నిర్మలాసీతారామన్ ఒప్పుకున్నది
- ఏమీ చేయని ఆ రెండు పార్టీలు మనకవసరమా?
- ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ 20 సీట్లలోపు మాత్రమే వస్తాయని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చెప్పారు. ‘కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నరు. వాళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు. అదొట్టి గ్యాస్. మళ్లా గదే 20లోపు సీట్లు’ అని ఎద్దేవా చేశారు. మళ్లీ › 3వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 67 per dozen | 82 | 151 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 104 | 172 |

Conditions Apply.

Issued in the interest of consumers





**రైతుబతుకు ఆగమే**

## పచ్చని పల్లెల్లో కాంగ్రెస్ ‘కౌలు’ చిచ్చు

**అన్నదాత మెడ చుట్టూ అల్లుతున్న ఉరితాడు**

- కౌలు చట్టంతో రైతుల భూ యాజమాన్య హక్కుకు ఎసరు
- మళ్లీ పాత రోజులొచ్చి ప్రతి గ్రామంలో భూ తగాదాలు
- కౌలుకు ఇచ్చేందుకు వెనుకంజ వేయనున్న రైతులు
- కౌలుదారులకు భూములు దొరకడమూ కష్టమే
- రాష్ట్రవ్యాప్తంగా భారీగా సాగు విస్తీర్ణం తగ్గే ప్రమాదం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్‌లోని ఒక ఇంటిని యజమాని అద్దెకు ఇచ్చాడు. నెలకు రూ.15 వేల కిరాయి. ప్రతి నెలా అద్దెకు ఉన్నాయన యజమానికి కిరాయి డబ్బులు ఇస్తున్నాడు. ఇట్ల కొన్ని ఏండ్లు కిరాయి కట్టిన తర్వాత ఆ ఇల్లు కిరాయికి ఉన్నాయనది అవుతుందా? ప్రభుత్వ రికార్డుల్లో యజమాని పేరు పోయి కిరాయికి ఉన్న వ్యక్తి పేరు వస్తుందా? అట్లెట్ల వస్తది? యజమాని యజమానే! కిరాయి వ్యక్తి కిరాయి వ్యక్తే!! కదా. కానీ, రైతు వ్యవసాయ భూమికి మాత్రం ఇది వర్తించదు. రైతు ఏవో కొన్ని కారణాల వల్ల తన భూమిని కౌలుకు ఇస్తే.. కౌలుదారు పేరు కూడా ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కుతుంది. ఇదెక్కడి అన్యాయం? రైతు అగ్గువకు దొరికిండా? బంజారాహిల్స్‌లో ఉండే ధనికులకు ఓ రూలు! దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతకు మాత్రం ఇంకో రూలా? అందుకే ముఖ్యమంత్రి › 5వ పేజీలో

## 10 హెచ్‌పీ మోటర్ల భారం 60 వేల కోట్లు

### మోటర్లు కొనేందుకు ఫార్మర్లపై 30 వేల కోట్లు.. ట్రాన్స్‌ఫార్మర్లపై మరో 30 వేల కోట్ల ఖర్చు

- 28 లక్షల మోటర్ల తయారీకి పట్టే సమయం ఐదేండ్లు
- ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలనూ మార్చాల్సిందే
- 5 లక్షల డీటీఆర్‌లను మార్చాలంటే ఐదేండ్లు కావాలి
- ఇదంతా జరిగేలోగా పదేండ్ల పాటు ఎవుసానికి తిప్పలే
- కాంగ్రెస్‌ను నమ్మితే రైతులకు వలస బతుకులే శరణ్యం

ఇది తెలంగాణ రైతులు సీరియస్‌గా ఆలోచించాల్సిన సమయం. కాంగ్రెస్ నేతలు చెప్తున్న మాటలు నమ్మితే వ్యవసాయరంగ భవిష్యత్తు ఏమవుతుందో విభిన్న కోణాల్లో లోతుగా ఆలోచించాల్సిన సందర్భం. కాంగ్రెస్ నేతలు చెప్తున్న 3 గంటల కరెంటు కోసం 10 హెచ్‌పీ మోటర్లను బిగించుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అది రైతులకు, ప్రభుత్వానికి మోయలేని భారంగా మారుతుంది. వ్యవసాయరంగం మరోసారి భయంకరమైన సంక్షోభంలోకి కూరుకుపోతుంది. మళ్లీ వలస బతుకులే దిక్కవుతాయి. › 5

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది?**



- వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు స్థానంలో 3 గంటలు మాత్రమే అందిస్తారు.
- ప్రస్తుతం వాడుతున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల స్థానంలో 10 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలి.
- ఇందుకు ఒక్కో రైతుపై రూ.1.10 లక్షల భారం పడుతుంది. మొత్తం 28 లక్షల మోటర్లను మార్చడానికి రూ.30 వేల కోట్ల భారాన్ని తెలంగాణ రైతాంగం భరించాలి.
- ఇప్పటికిప్పుడు 28 లక్షల 10 హెచ్‌పీ మోటర్ల కోసం ఆర్డర్ ఇచ్చినా అవన్నీ సిద్ధం కావాలంటే కనీసం ఐదేండ్లు పడుతుంది.
- ఐదేండ్ల కాలంలో వ్యవసాయం కునారిల్లుతుంది. పంటల సాగు తగ్గుతుంది. ఉత్పత్తి తగ్గుతుంది.
- 10 హెచ్‌పీ మోటర్లను నడపడానికి అనుగుణంగా ట్రాన్స్‌కో వ్యవస్థలో 10,000 ఎంవీయే సామర్థ్యాన్ని పెంచడానికి, డిస్కంల పరిధిలో 5 లక్షల డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేయడానికి ప్రభుత్వం మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేయాలి.
- దీనితో రైతాంగం బతుకుదెరువు కోసం ముంబై, దుబాయి, బొగ్గుబాయిలకు వలస వెళ్లాల్సిన దుస్థితి దాపురిస్తుంది.